ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 15-10-2025 పేజీలు : 7



భద్రాచలంలో గిరి ప్రదక్షిణలో అశేష 3

## జన సందోహంతో కిక్కిరిసిన భద్రగిరి

తరలివెళ్లిన చెల్పూర్ గ్రామము శ్రీ రామదాసు భక్తమండలి

# ధాన్యం సేకరణకు ప్రణాళిక సిద్ధం



వరంగల్, అక్టోబరు 14 :
వానాకాలంలో సాగైన వరి ధాన్యం సేకరణకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. మరో నెల రోజుల్లో దిగుబడి వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తుగా ధాన్యం సేకరణ ఏర్పాట్లపై వ్యూహరచన చేస్తున్నారు. జిల్లాలో ఆలస్యంగా వరి నాట్లు వేసుకోవడంతో ఈ నెలాఖరు వరకు కోతలు ప్రారంభం కానుండడంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో 7.50 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 8 లక్షల మెట్రిక్ టన్నుల వరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, దిగుబడి అంచనా, వసతులు తదితర ఏర్పాట్లపై జిల్లా పౌరసరఫరా శాఖ, వివిధ ఏజన్సీలు, రైస్ మిల్లర్లతో ఇటీవల కలెక్టర్ సత్య ప్రసాద్ నేతృత్వంలో అధికారులు సమావేశం నిర్వహించారు. జిల్లాలో వానాకాలం సీజన్ 2025-26 సంవత్సరానికి గాను 421 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో ఐకేపీ కేంద్రాలు 187, సహకార సంఘాల కేంద్రాలు 283, ఒకటి మెప్మా ఆధ్వర్యంలో కేంద్రం ఏర్పాటు చేయనున్నారు.

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

## పేదింటి ఆడపడుచులకు వరం

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ

వరంగల్ సిటీ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):
వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధి లోని వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన 530 మంది లబ్ధిదారులకు 5 కోట్ల 30 లక్షల 61 వేల 480 రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను, 103 మందికి 35 లక్షల 37 వేల 700 రూపాయల చీఫ్ మినిస్టర్ రిలీఫ్ చెక్కులు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాలను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి మంగళవారం నగరంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో మంగళవారం మంత్రి కొండ సురేఖ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.

మిగతా 4లో...



## ములుగు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి

సానుకూలంగా స్పందించిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

6 లో..



## మహిళ వ్యవసాయ కూలీలకు ఉపకరణాల పంపిణీ



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 14:**
మండలంలోని పరశురాంపల్లి గ్రామంలో150 మంది మహిళా వ్యవసాయ కూలీలకురోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సహకారం తోసేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీల కొరత ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో ఉన్నకొద్ది మంది కూలీలకు తక్కువ శ్రమ తో పనులు చేసే విధంగా పనిముట్లు అందించాలనే ఉద్దేశ్యం తో రోటరీ క్లబ్ వరంగల్ సహకారం పనిముట్లు అందించటం జరిగిందని,ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండూరు శివ ప్రసాద్ క్లబ్ మెంబెర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆదర్శ రైతు కట్కూరి తిరుపతి రెడ్డి లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిఆర్ ఎస్ నాయకుల ఆర్థిక సాయం



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 14:**
బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నగరంపల్లి గ్రామానికి చెందిన మేకల సలేంద్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 3 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తొట్ల రాజుగోల్ల జాలిగాపు రవి శ్రీ పెల్లి రమణాచారి ఈడబోయిన గట్టయ్య వెంగళ బుచ్చయ్య మంగ గోపాల్ మంగరాజు సమ్మయ్య సిద్దు తదితరులు పాల్గొన్నారు.

### యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని

## దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 14:**



మంగళవారము యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన భూపాలపల్లి శాసనస భ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి తీర్థ ప్రసాదాలు దేవుని ఆశీస్సులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎన్.ఎస్.ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు పారిశ్రా మికవేత్త లింగంపల్లి వేణురావు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం 'సమశోధిని-25' పోస్టర్ ఆవిష్కరణ

**హసన్ పర్తి, అక్టోబర్-14 (ప్రజాజ్యోతి):**
కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్‌లో జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం 'సమశోధిని–25' పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని డీన్ అకడమిక్ వ్యవహారాలు, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సాంకేతిక మహోత్సవం అక్టోబర్ 17, 18 తేదీల్లో జరగనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.ప్రొఫెసర్ కె. వేణుమాధవ్ మాట్లాడుతూ, 'ఊహ నుండి ఆవిష్కరణ' అనే అంశంతో జరిగే ఈ సమశోధిని–25 ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక, నాయకత్వ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. పదికి పైగా ఇంజనీరింగ్ విభాగాలు, యం.బి.ఏ. విద్యార్థులు వివిధ సాంకేతిక వర్క్‌షాప్‌లు, పేపర్ ప్రెజెంటేషన్లు, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, ట్రెజర్ హంట్, ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విజేతలకు రూ.1 లక్ష వరకు బహుమతులు అందజేయనున్నారు.డీన్ స్టూడెంట్ వ్యవహారాలు ప్రొఫెసర్ ఎం. శ్రీలత తెలిపారు. – ఆసక్తిగల విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను అక్టోబర్ 15లోపు పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా. టి. మధుకర్ రెడ్డి, డా. ఎస్. సునీల్ ప్రతాప్ రెడ్డి, డా. బి. విజయ్ కుమార్, డా. డి. ప్రభాకరాచారి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**-మున్నూరుకాపు సంఘము మండల అధ్యక్షుడు పుప్పాల దీపక్ పటేల్**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 14:**
స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి అని పుప్పాల దీపక్ పటేల్ కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం అగ్రకులాలకు మింగుడు పడడం లేదని ఈ సందర్భంగా మాట్లాడారు కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ కల్పించడంలో వెనుకడుగు వేస్తుందని తెలియజేశారు ఈరోజు అన్ని పార్టీలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు వాళ్ళ పార్టీల జెండాలు మోస్తూ అధికారంలోకి ఈ ఓసీలను తీసుకొస్తున్నారని బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీల ఐక్యతతో రాజ్యాధికారం వైపు ప్రయాణం సాగిస్తారని ఆలోచనతోనే ఇవాళ స్థానిక సంస్థ లలో బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం పట్ల నిర్లక్ష్యంగా పార్టీల వ్యవరిస్తున్నాయ ని స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాస్వామ్య బద్ధంగా మున్నూరుకాపు సంఘము ధర్నాలు చేస్తామని తెలిపారు.

## సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన

**ఏ ఎస్ ఐ**

రాయపర్తి మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్య కార్యాలయం లో మంగళవారంస్నేహ మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ఏ .ఎస్ .ఐ మేడం పాల్గొని రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ క్రైమ్, కిశోర బాలికల ఎదుర్కొంటున్న సమస్యల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఏపీఎం రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లల్ని పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు వారు చేస్తున్న కృత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వారిని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని కోరారు. వారి మొబైల్ ఫోన్లను కూడా చెక్ చేయాలని అన్నారు. ఎవరితో మాట్లాడుతున్నారు ఎక్కడికి వెళుతున్నారో గమనించాలని వారిని సన్మార్గంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీసీలు యాదగిరి, సుధాకర్, స్వామి ,పావని, సమాఖ్య అధ్యక్షురాలు నీరజ, ప్రణీత, రేష్మ వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ల సాధన కోసం 18న బంద్ విజయవంతం చేయాలి

**బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు రజిత**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 14:**
బీసీ జెఏసి ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు మేకల రజిత విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం కోసం బీసీ జెఏసి బంద్ తలపెట్టిందని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, ఆదేశాలతో రాష్ట్ర కమిటీ సభ్యులు వంగ రవి యాదవ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రిజర్వేషన్ సాధన కోసం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని బీసీ సంఘాలు సంయుక్తంగా జేఏసీ ఏర్పాటు చేసి 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు చేపట్టిన బంద్ కార్యక్రమాన్ని బిసి వర్గాలన్నీ తమ బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని రజిత అన్నారు.




# భద్రాచలం లో గిరి ప్రదక్షిణలో అశేష జన సందోహంతో కిక్కిరిసిన భద్రగిరి

## తరలివెళ్లిన చెల్పూర్ గ్రామము శ్రీ రామదాసు భక్తమండలి





**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 14:** సీతారామచంద్ర స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా భద్రాచల పుణ్యక్షేత్రంలో భక్త రామదాసు ట్రస్ట్ ఆధ్వర్యంలో రామదాసు పదవతరం వారసులు శ్రీ కంచర్ల శ్రీనివాసరావు సమక్షంలో నిర్వహించిన గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్తుల రామనామ సంకీర్తనలు కోలాటాలు నృత్య ప్రదర్శన నడుమ అత్యంత కోలాహలంగా కనుల పండుగగా భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ఈవో,కంచర్ల శ్రీనివాసరావు రామదాసు భక్తి మండలి చెల్పూర్



వారి రామకోటి పుస్తకాలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఇతర జిల్లాలు రాష్ట్రాల నుంచి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు కంచర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రామనామం విశ్వవ్యాప్తమని ఈ కార్యక్రమాన్ని రామయ్య దీవెనలతో నిర్వహించడం పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు కార్యక్రమానికి విశేషంగా సహకరించిన చెల్పూరు రామదాసు భక్తమండలి సభ్యులు మహిళా భక్తులు ఆలయ ఈవో ఏఈవోలు ఆలయ పూజారులు సిబ్బంది మీడియా సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించాలి

## జిల్లా విద్యాశాఖ అధికారి .బహునూతుల రంగయ్య నాయుడు

**చెన్నారావుపేట అక్టోబర్ 14( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం లోని కేజీబీవీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి బి.రంగయ్య నాయుడు ఆకస్మికంగా సందర్శించారు.ఈసందర్శనలోవిద్యార్థుల హాజరు,ఉపాధ్యాయుల హాజరు పలు రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.ఉపాధ్యాయుల తరగతి బోధనను పరిశీలించారు.అలాగే పాఠశాల లోని వంట గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం ను పెట్టాలని తెలిపారు.పాఠశాల లో వున్న స్టోర్ రూం ను తనిఖీ చేసి తాజా కూరగాయలు , వంటనూనె లను పరిశీలించారు.అలాగే ఐ ఎఫ్ . ఎల్ ప్యానెల్ ,ఖాన్ అకాడమీ,సైన్స్ ల్యాబ్ ల గురించి ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.అలాగే వికసిత భారత్ బిల్డ్ దాన్ 2025 నందు పాఠశాల వివరాలను నమోదు చేయాలని తెలిపారు.అలాగే విద్యార్థులతో డి ఈ. ఓ.మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలి అని తెలిపారు. అలాగే



జయముఖీ కాలేజ్ యందు ఫిజికల్ సైన్స్ మరియు మ్యాథ్స్ ఉపాధ్యాయులు కు డిజిటల్ లెర్నింగ్ పై జరుగుతున్న ఒరియెంటేషన్ తరగతులను ప్రారంభించారు.ఈ తరగతులను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉంద్రాతి సుజన్ తేజ, కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ మిట్టపల్లి జ్యోతి ,ఉపాధ్యాయుని లు రాజేశ్వరి,యశోద మరియు సిఆర్పి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి

## - డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి సాంబశివరావు - కీర్తి నగర్ కాలనీలో ఇంటింటికి పోలియో చుక్కల పంపిణీ



**వరంగల్ సిటీ, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** సబ్ నేషనల్ ఇమ్యునైజేషన్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించని పిల్లలకి ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు. జిల్లాలో మొదటి రోజు 101 పోలియో కేంద్రాలలో, బస్టాండులు ,రైల్వే స్టేషన్ మరియు మొబైల్ బృందాలతో పోలియో చుక్కలు అందించగా పోలియో చుక్కల కేంద్రానికి తీసుకురాని పిల్లల కోసం సోమ, మంగళవారాలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయని పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలియజేశారు. మంగళవారం నగరంలోని కీర్తి నగర్ పట్టణ ప్రాథమిక కేంద్రం పరిధిలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం ఐదు సంవత్సరాలలోపు పిల్లలు (20121 )ఉండగా ప్రయాణంలో ఉన్నవారు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వారితో కలిసి 20956 మందికి మొత్తం(108శాతం) పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు ఆయన తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు వైద్యాధికారులు ,ఆరోగ్య సిబ్బందితోపాటు అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది ,మహిళా సమాఖ్య సభ్యులు , నర్సింగ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం ను జిల్లా అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగినదని తెలిపారు.

# జిల్లా అధ్యక్ష పదవి రేసులో కోటగిరి సతీష్ గౌడ్

## కరుడు కట్టిన కాంగ్రెస్ వాది. పార్టీ బలోపేతమే

## శ్వాసగా పనిచేసిన యువ నాయకుడు

**టేకుమట్ల అక్టోబర్ 14 ప్రజాజ్యోతి న్యూస్:**పట్టు వీడనీ విక్రమార్కుడిలా పార్టీని బలోపేతం చేయడంలో ఆయనది ప్రత్యేక పాత్ర... జిల్లాఅధ్యక్షుడిగా అవకాశమిస్తే పార్టీని మరింత పటిష్టపరిచి,నూతన నాయకులను పార్టీకిఅందిస్తానంటున్న సతీష్ గౌడ్.నూతన జిల్లా కమిటీ అధ్యక్షుడికి ఎన్నిక అభిప్రాయ



సేకరణకు వచ్చిన అబ్జర్వర్లకి దరఖాస్తు అందించిన సతీష్ గౌడ్.భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేసులో టేకుమట్ల మండలం ఏంపేడు గ్రామానికి చెందిన యువజన నాయకుడు టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఉన్నారు.గత 15 సంవత్సరాలుగా కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీకార్యకర్తగా,యువజన కాంగ్రెస్ నాయకుడిగా,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి ఎంతోమంది యువజన కాంగ్రెస్ సైనికులను తయారు చేసి పార్టీకి కొత్త తరాన్నిఅందించడానికి నా పాత్ర పోషించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10సంవత్సరాల పరిపాలనలో తనతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్నో ఇబ్బందులు గురి చేసిందని,ఎన్నో అవమానాలకు గురిచేసి,ఎన్నో అక్రమ కేసులు బనాయించి, ఆర్థికంగా మానసికంగా హింసించిన భరించి బాధ్యతతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ. కుటుంబానికి దూరమై నిద్రలేని రాత్రులు గడిపి.గ్రామాల్లో పార్టీ బలోపేతానికి తాను పడ్డ కష్టం ప్రజలు గమనించారన్నారు.నాడు అధికార పార్టీ ఎన్నో ప్రలోభాలు పెట్టిన.అక్రమ కేసులు పెట్టిన కార్యకర్తలు అధైర్య పడకుండా ఎప్పటికప్పుడు వారికి ధైర్యం చెబుతూ,పార్టీని కాపాడుకోవడం అధిష్టానానికి తెలిసిన విషయమేనన్నారు.కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సహకారంతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,డిసిసి అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో.పీసీసీ ఏ కార్యక్రమం ఇచ్చినా మొక్కవోని దీక్షతో ముందుకు నడిపించి పార్టీ కార్యక్రమంలో గానీ,సోషల్ ఆక్టివిటీస్ లో గాని ఈరోజు జిల్లాలోనే టేకుమట్లమండలాన్నిఆర్గనైజేషన్పరంగాముందుకుతీసుకువెళ్లిననాయకునిగా,ఎంతోమంది జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులను టేకుమట్ల మండలం నుండి అందించిన నాయకుడిగా,పార్టీ లయాల్టీ ఉన్నా ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నేను జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తుచేసుకున్నానని,తప్పకుండా ఆ పదవికి న్యాయం చేసే శక్తి నాకు ఉందని కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు.పార్టీ అంటే ప్రాణంగాభావించి,సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోటి సాధ్యం రాహుల్ గాంధీ నాయకత్వంలో సాధ్యమవుతుందన్నారు.2018 ఎన్నికల్లో చెమటోడ్చి గెలిపించిన గండ్ర వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మోసం చేసి పార్టీ మారితే,తను రాజీనామా చేయాలని ఎన్నో నిరసన కార్యక్రమాలు చేసిన వ్యక్తిగా,అతను ఎన్ని నిర్బంధాలు చేయాలని చూసినా ఎన్ని అక్రమ కేసులు నా మీద బనాయించాలని చూసిన పార్టీయే ప్రాణంగా బ్రతికిన వ్యక్తిగా,ఈ రోజు వరకు అక్రమ కేసులపై కోర్టుల చుట్టూ తిరుగుతున్న వ్యక్తిగా,గత 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా చేసిన కార్యక్రమాలు చూసి తనకు అవకాశం కల్పించాలని సతీష్ గౌడ్ పార్టీ అధిష్టానాన్ని కోరినాడు.బీసీ సామాజిక వర్గానికి చెందినవ్యక్తి,కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో ఇష్టంగాపనిచేస్తూ,టేకుమట్ల మండలాన్ని జిల్లాలో,ఉమ్మడి జిల్లాలో పార్టీ కార్యక్రమాల పరంగా చురుగ్గా పాల్గొంటు ఒక ప్రత్యేకత ను చాటిన సతీష్ గౌడ్ కి అధ్యక్ష పదవి రావాలని కాంగ్రెస్ పార్టీ అభిమానులు యువకులు కోరుకుంటున్నారు.

# ఎమ్మెల్యే ‘దొంతి’ ని పరామర్శించిన టీఎన్జీవో నాయకులు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):**నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి ఇటీవల దివంగతులు అయ్యారు. కాగా మంగళవారం వరంగల్ జిల్లా ఉద్యోగుల జాక్ చైర్మన్, టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రాంకిషన్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ఎమ్మెల్యే



దొంతిని వారి నివాసంలో పరామర్శించారు. ఈ కార్యక్రములో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సిటీ అధ్యక్షులు శంకేషి రాజేష్, జిల్లా నాయకులు గణేష్, రవికుమార్, రావేందర్ మరియు ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బుట్టెం గారి మాధవరెడ్డి ఛాలెంజ్ పై బీసీలు ఒక్కటిగా మారాలి

**చింతకింది కుమారస్వామి**


బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి

**నల్లబెల్లి/ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, బీసీ సంఘాల నాయకులు, బీసీ ఓటర్లందరిని అగ్రకుల అహంకారాన్ని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. రెడ్డి జాగృతి అధ్యక్షుడు బుట్టెం గారి మాధవరెడ్డి బీసీలను అవహేళన చేస్తూ చేసిన వ్యాఖ్యలు, ఛాలెంజ్ పై ఆయన తీవ్రంగా స్పందించారు.బీసీలు లేకుండా సమాజం మనుగడే లేదని, అగ్రకులాల భూములు, కంపెనీలలో బహుజనులు తరతరాలుగా శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై బీసీలు అగ్రకుల పార్టీల జెండాలను పక్కకు పెట్టి ఏకం అయి, తమ వాటా సంపద, రాజకీయ, సామాజికహక్కులనుస్వాధీనంచేసుకోవాలనిలుపునిచ్చారు.రాజకీయ పార్టీలలో ఉన్న బీసీ నాయకులు, బీసీ సంఘాలు, ఓటర్లు ఈ అవమానకర వ్యాఖ్యలపై గళం వినిపించాలని, మాధవరెడ్డి చేసిన సవాల్ ను తిరస్కరించాలని అన్నారు. సమావేశంలో మండల కన్వీనర్ కడియాల క్రాంతి కుమార్, నాయకులు కోల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేదింటి ఆడపడుచులకు వరం

**- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధి లోని వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన 530 మంది లబ్ధిదారులకు 5 కోట్ల 30 లక్షల 61 వేల 480 రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను, 103 మందికి 35 లక్షల 37 వేల 700 రూపాయల చీఫ్ మినిస్టర్ రిలీఫ్ చెక్కులు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాలను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం నగరంలోని శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో మంగళవారం మంత్రి కొండ సురేఖ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లిలకు మేమున్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. అందరికీ సమాన న్యాయం చేయడం, నిరుపేదల కుటుంబాలు వెలుగులు నింపడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు పోతున్నదని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమం అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు . ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, మహలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతున్నాయన్నారు. ఉచిత బస్సు సౌకర్యం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేనివిధంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.రైతుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం, మద్దతు ధర వంటి వాటిని ప్రవేశపెట్టి రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని తెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే 4వేల పైగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గంకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం ప్రభుత్వం 200 కోట్లను నిధులు కేటాయించిందని, త్వరలోనే వరంగల్ తూర్పులో భూమి పూజ చేస్తామన్నారు. త్వరలోనే సమీకృత వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంను ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, ఉమా దామోదర్, పోశాల పద్మ, చింతాకుల అనిల్, భోగి సువర్ణ, కావేటి కవిత, పల్లం పద్మ, గుండు పూర్ణ చందన, డిఆర్ ఓ విజయలక్ష్మి, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# బుద్ధుడి చిత్రపటానికి పూలమాల



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 14:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధ మతం స్వీకరించిన రోజున పురస్కరించుకొని గౌతమ బుద్ధుడు చిత్రపటానికి అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్న యుగంధర్ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య హాజరయ్యారు అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హిందువుగా పుట్టి హిందూగా మరణించాదని భారత దేశంలో ఉన్న అన్ని మతాల గురించి తెలుసుకొని గౌతమ బుద్ధుడి బోధనలు సూక్తులు సిద్ధాంతాలు నచ్చి అక్టోబర్ 14,1956న 5 లక్షల మందితో మహారాష్ట్రలోని నాగపూర్ లో బౌద్ధ మతాన్ని స్వీకరించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం సారయ్య కట్కూరి మొగిలి చందర్ మొగిలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న రాజనాల శ్రీహరి



**వరంగల్ సిటీ, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజనాల శ్రీహరి దరఖాస్తు చేశారు. మంగళవారం నగరానికి వచ్చిన ఏఐసీసీ ప్రతినిధి నవ జ్యోతి పట్నాయక్ ను రాజనాల మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తును అందించారు. అనంతరం రాజనాల మాట్లాడుతూ గత 30 సంవత్సరాల రాజకీయ అనుభవంలో ప్రజలకు, పార్టీకి సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. తనకు డిసిసి అధ్యక్షుడిగా అవకాశం ఇస్తే జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తన దరఖాస్తుపై ఏఐసిసి ప్రతినిధి సానుకూలంగా స్పందించినట్లు రాజనాల తెలిపారు. రాజనాల వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్, రాజీవ్ యూత్ జిల్లా అధ్యక్షుడు సోల విజయ్ ఉన్నారు.

# స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

**- ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రజాసేన వ్యవస్థాపకుడు రమేష్ వర్మ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రమేష్ వర్మ మాట్లాడుతూ..స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం రెడ్డిలకు మింగుడు పడడం లేదని, కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ల కల్పించడంలో వెనుకడుగు వేస్తుందని అన్నారు.అన్ని పార్టీలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు వాళ్ళ పార్టీల జెండాలు మోస్తూ అధికారులు ఓసీలను తీసుకొస్తున్నారని బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఎస్సీ,ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీల ఐక్యతతో రాజ్యాధికారంవైపు ప్రయాణం సాగిస్తారనే ఆలోచనతోనే స్థానిక సంస్థ లలో బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం పట్ల నిర్లక్ష్యంగా పార్టీలు వ్యవరిస్తున్నాయని ఆరోపించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నాలు నిరసనలు చేస్తామని బొమ్మకంటి రమేష్ వర్మ హెచ్చరించారు.

# రేషన్ డీలర్లకు కమిషన్ బకాయిల భారం

**ఆరు నెలలుగా చెల్లింపులు లేక ఆర్థిక ఇబ్బందులు తీవ్రం**

**మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు యార మధుకర్**



**నల్లబెల్లి/ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రేషన్ డీలర్లు గత ఆరు నెలలుగా కమిషన్‌లు అందక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. రాష్ట్ర, కేంద్ర కమిషన్ బకాయిలు విడుదల కాకపోవడంతో దుకాణాల నిర్వహణ, రవాణా ఖర్చులు, సహాయకుల వేతనాలు వంటి భారం తమ భుజాలపై వేసుకోవాల్సి వస్తోందని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు యార మధుకర్ తెలిపారు.కార్డుదారులకు ఇబ్బంది కలగకుండా రుణాలు తీసుకుని వ్యవస్థను కొనసాగిస్తున్నామని ఆయన అన్నారు. ఇప్పటికే పలు మార్లు జిల్లా, రాష్ట్ర కమిటీలు డీఎస్ఓ, కలెక్టర్, సివిల్ సప్లై కమిషనర్‌లకు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారమవ వలసి ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు నెలలుగా కమిషన్ రాక రేషన్ డీలర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ కమిషన్ విడుదల చేయాలి. ప్రతి నెల రవాణా, అద్దె, సహాయకుని వేతనాలు తామే భరించడం ఇప్పుడు అసాధ్యమవుతోంది, అని యార మధుకర్ అన్నారు. రాష్ట్ర కమిటీ బంద్‌కు పిలుపునిస్తే స్వచ్ఛందంగా షాపులను మూసివేసి సమ్మెలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నామని రేషన్ డీలర్లు హెచ్చరించారు.

# బిసిలను అణిచివేసేందుకే అగ్రవర్ణ ఆదిపత్య కులాల కుట్రలు

**-జనాభాలో 60 శాతం బిసిలు ఉన్నా 42శాతం రిజర్వేషన్ల పై ఎందుకు ఈ రాద్ధాంతం**

**-బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**చెన్నారావుపేట అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల కేంద్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై మండలంలోని బీసీ నాయకులతో పెద్ద ఎత్తున ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా హైకోర్టులో అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావాలని హైకోర్టులో పిటిషన్ వేసి బీసీల రిజర్వేషన్లను కుట్రపూరితంగా ఆపడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్టంలో 60 శాతానికి పైగా ఉన్న బిసిలను79 ఏళ్లుగా అణిచివేతకు గురి చేస్తూ విద్య వైద్య ఉద్యోగం ఉపాధి రంగాలతో పాటు రాజకీయ రంగంలో జనాభా దామాషా ప్రకారం వనరులు రాకుండా రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంలో అణిచివేసేందుకు కొనసాగుతున్న కుట్రలో భాగమే అని అన్నారు. బీసీ సంఘాల పోరాటాల ఫలితంగానే 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే సమయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు చూస్తే బీసీ రిజర్వేషన్ల పై జి ఓ ఇచ్చింది రెడ్డి ప్రభుత్వం అడ్డుకుంటుంది రెడ్డి కులాలు రెడ్డి జాగృతి అనేది స్పష్టంగా అర్థం అవుతుందని ఇప్పటికైనా బీసీలు ఆలోచన చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు అగ్రవర్ణ పార్టీలకు చెంచాలుగా మారారని అటువంటి వారు ఇంకా ఎవరైనా ఉంటే సోయి తెచ్చుకుని 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు బీసీ సంఘాలతో కలిసి రావాలని సూచించారు. ఈ అగ్రవర్ణ ఆధిపత్య కులాల దాడి బీసీల ఆత్మగౌరవం పై కొనసాగుతున్న దాడి అని డ్యాగల శ్రీనివాస్ మండి పడ్డారు. బిసి రిజర్వేషన్ 42శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చితేనె రక్షణ ఉంటుందని తెలిసిన ఈ దోపిడీ అగ్రవర్ణ పాలక ప్రతిపక్ష పార్టీల కుట్రల ఫలితమే హైకోర్టు స్టే అని అందుకే రాబోయే రోజుల్లో బీసీ సమాజం ఈ అగ్రవర్ణ పార్టీల కుట్రలను తిప్పికొట్టే విధంగా మార్పు చెందాలని అన్నారు. మా పోరాటం బీసీ రిజర్వేషన్లతో పాటు హక్కులను సాధించుకునే వరకు మా పోరాటం తెలంగాణ ఉద్యమం తరహాలో కొనసాగుతుందని డ్యాగల శ్రీనివాస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా కార్యదర్శులు సంగెం రమేష్, మేరుగు శంకర్ లింగం, మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, ఉపాధ్యక్షుడు ముత్యం చేరాలు, మండల నాయకులు బుర్ర సుదర్శన్ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ నరేందర్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ అధ్యక్షుడు తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు కుండె కుమారస్వామి కురుమ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి, పాపయ్యపేట గ్రామ అధ్యక్షుడు సాయికృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కందాల వెంకటేశ్వర్లు, కోశాధికారి సంతోష్ గౌడ్, చిట్టె శ్రీనివాస్,మొర్రి కట్టయ్య, కొత్తపల్లి బోస్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**-సాదా బైనామ దరకాస్తులను సత్వరమే పరిష్కరించాలి**

**-అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**



**రాయపర్తి,అక్టోబర్ 14 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సాదా బైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి,ఆర్ఐచంద్రమోహన్,ఏఆర్ఐ సంధ్య రాణి,సర్వేయర్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలి

**-వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి -జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 14:** ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. మంగళవారం ఆయన గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్ ఫార్మసీ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రభుత్వ వైద్యంపై రోగులకు నమ్మకం కలిగేలా పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని సిబ్బంది అందుబాటులో ఉండాలని వైద్యాధికారిణి డాక్టర్ అల్లూరి అనూష ను ఆదేశించారు.

# నర్సంపేటలో ఐదుగురు దొంగల ముఠా అరెస్ట్

**2 లక్షల బంగారం వెండి,నగదు,వాహనాలు స్వాధీనం**



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** నర్సంపేట నియోజకవర్గం సహా పలుప్రాంతాల్లో తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురి ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి నర్సంపేట పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఏసీపీ రవీందర్ మాట్లాడుతూ ఒక గ్రూప్ గా ఏర్పడిన ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వీరిలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఎండీ. ఇమ్రాన్ సూత్రధారి కాగా, అదే జిల్లాకు చెందిన మాదాసు భార్గవి, నవీన్ లు అతనితో చేతులు కలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి చెందిన బత్తుల రాజేశ్వరి,కుంజా విజయతో కలిసి రాత్రిళ్ళు దొంగతనాలకు పాల్పడ్డారు. నర్సంపేట డివిజన్ లో ఆగస్టు నెలలో ఖానాపురం మండలం బుధారావుపేటలో, సెప్టెంబర్ నెలలో నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డులో గల ఓ నగల షాపులో దొంగతననానికి పాల్పడినట్లు గుర్తించారు. మరో రెండు దొంగతనాలు మహబూబాబాద్ పట్టణంలో చేసినట్లు గుర్తించారు. దొంగతనాల్లో దోచుకున్న సొమ్ములో కొంత మేరకు అవసరానికి వాడుకున్నట్లు, మరికొంత ఆటో, ద్విచక్ర వాహనం కొనడానికి వాడుకున్నట్లు పోలీసులు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన వాటిలో 2 లక్షల బంగారం, 38 తులాల వెండి వీటి విలువ రూ.4 లక్షల 30వేలుగా పోలీసులు నిర్ధారించారు. వీటిలో 2 లక్షల 70 వేల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. రూ . లక్షా ముప్పై వేలు రికవరీ చేసినట్లు స్పష్టం చేశారు. ఐదుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలిస్తున్నట్లు తెలిపారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ



**వరంగల్ సిటీ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం లబ్ధిదారులకు మంగళవారం శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్ లో మంగళవారం చెక్కులను పంపిణి చేసారు. మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా శివనగర్ 34 డివిజన్ కు సంబంధించిన 19చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మెన్ శామంతుల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు చిట్టీమల్ల శ్రీనివాస్, డివిజన్ మహిళా నాయకులు రావుల విజయ రాంచందర్, కొర్రపాటి రాధిక, పట్టూరి సుధాకర్, రాజు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ప్రజాజ్యోతి -మొగుళ్ళ పల్లి (అక్టోబర్ 14):** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను మంగళవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బద్దం పల్లె గ్రామానికి చెందిన యాళ్ళ కిరణ్,సామాల నిరంజన్ రెడ్డి,బద్దం జయపాల్ రెడ్డి, యాళ్ళ చిరంజీవి లు పోతుగల్లు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ట్రాక్టర్ లో ఇసుకనుతరలిస్తుంటే పోతుగల్లు, కొరికిశాల, ముల్కలపల్లి వాగు బ్రిడ్జి వద్ద ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



# కేటీకే ఓసి-2, 3 ప్రాజెక్టులను సందర్శించిన డైరెక్టర్ పీపీ





**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 14:** భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసి-2, గణపురం ఏరియాలోని ఓ సి-3 ప్రాజెక్టులను డైరెక్టర్ పీపీ వెంకటేశ్వర్లు ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి మంగళవారం సందర్శించారు. సందర్శన సందర్భంగా ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితులు, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఎదురవుతున్న సవాళ్లను ఆయన వివరంగా సమీక్షించారు. వర్షాల కారణంగా గనిలో నిల్వవున్న నీటిని తక్షణమే తొలగించి ఉత్పత్తి కార్యకలాపాలను వేగంగా పునరుద్ధరించాలంటూ సూచించారు. భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, సమర్థవంతమైన ఉత్పత్తి కొనసాగింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం సింగరేణి కాలరీస్ లిమిటెడ్ సిఎండి ఆధ్వర్యంలో ఓబిఆర్ కాంట్రాక్టర్లు, డైరెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో వారు పాల్గొన్నారు. జిఎం కార్యాలయంలో ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికలు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, మిషినరీ సదుపాయాలపై సమీక్ష చేపట్టారు. యంత్రపరికరాలు, ఎలక్ట్రికల్ మెషినరీ, సర్వీస్ మరియు మైనింగ్ పరికరాల వినియోగం, నిర్వహణ అంశాలపై చర్చించి, అవసరమైన సాంకేతిక అభివృద్ధి చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతీ ఏరియా ప్రాజెక్ట్ స్థాయిలో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. భద్రతతో కూడిన ఉత్పత్తి సంస్థ అభివృద్ధికి మూలస్తంభం. ప్రతి ఒక్కరి సమష్టి కృషితోనే సింగరేణి మరింత ముందుకు సాగుతుంది అన్నారు. సాంకేతిక ఆధునీకరణ, సమర్థవంతమైన మానవ వనరుల వినియోగం, మరియు యంత్రపరికరాల సద్వినియోగం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం అత్యవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి శ్యాంసుందర్, మేనేజర్ రమాకాంత్, సీఎంఓఏఐ అధ్యక్షులు నజీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి

## - సానుకూలంగా స్పందించిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. కాగా మంత్రి సీతక్క చేసిన విజ్ఞప్తికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని సాగు నీటి ప్రాజెక్టులపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు.సమావేశంలో ములుగు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై చర్చ జరిగింది.ములుగు జిల్లాలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని మంత్రి సీతక్క కోరారు.ఏటూరునాగారం, మంగపేట మండలాల్లో గోదావరి నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను తక్షణం పూర్తి చేయాలని ఆమె సూచించారు.అలాగే రామప్ప సరస్సుపై పొట్లాపూర్ ఎత్తిపోతల పథకానికి పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామప్ప నుండి లక్నవరం వరకు దేవాదుల పైప్‌లైన్ పనులను ప్రారంభించాలని సీతక్క సూచించారు. ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలు అందేలా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని మంత్రి సీతక్క కోరారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ములుగు ప్రాంతంలోని పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రాజెక్ట్‌ల పురోగతిపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# తల్లిదండ్రుల పట్ల ప్రేమతో సమాజానికి సందేశం ఇచ్చిన గోలి శ్యాంసుందర్ రెడ్డి



**ఎల్కతుర్తి, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం ఎల్కతుర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ గోలి శ్యాంసుందర్ రెడ్డి ఒక విశిష్ట నిర్ణయం తీసుకున్నారు. తన సొంత మూడు ఎకరాల భూమిని ప్రభుత్వ అవసరాల కోసం బహూకరించారు.జిల్లా రెవెన్యూ అధికారులను స్వయంగా కలిసి భూమి బహుకరణ పత్రాలను అందజేసి సంతకం చేసిన ఆయన,ఆ పత్రాల ప్రతిని స్థానిక ఎమ్మార్వోకు పంపించి భూమికి హద్దులు నిర్ణయించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.2021లో తన భార్య కరోనా కారణంగా మరణించగా, అప్పటి నుండి కుమారుడు వివిధ రకాలుగా వేధించి హనుమకొండలోని ఇంటి నుండి వెళ్లగొట్టాడని ఆయన తెలిపారు. ప్రస్తుతం స్వగ్రామంలోని పాత ఇంట్లో ఒంటరిగా జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు.ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారంగా తల్లిదండ్రులను సంరక్షించని వారికి వారి ఆస్తులపై హక్కు ఉండదు అనే తీర్పు తనను బాగా ప్రభావితం చేసిందని శ్యాంసుందర్ రెడ్డి వెల్లడించారు.తల్లిదండ్రులను వదిలేసి స్వార్థపూరితంగా జీవించే వారికి ఇది ఒక మంచి గుణపాఠం కావాలని, సమాజంలో తల్లిదండ్రులను గౌరవించి చూసుకోవాలనే స్పృహ పెరగాలని ఆకాంక్షించారు.అంతేకాక, తాను ప్రభుత్వానికి బహూకరించిన భూమిలో ప్రభుత్వం ఒక పాఠశాల, కళాశాల లేదా కార్యాలయాన్ని నిర్మించి తన భార్య జ్ఞాపకార్థంగా ఆమె పేరును ఆ సంస్థకు ఇవ్వాలని అధికారులను కోరారు.

# డిసిసి పీఠం మల్లాడి రాంరెడ్డికి దక్కేనా

## - పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్న మల్లాడి రాంరెడ్డి

## - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తనను నియమించాలని వినతి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామానుజా పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రస్తుత టిపిసిసి ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పీఠం దక్కేనా..?అనేది జిల్లాలో చర్చనీయ అంశంగా మారింది.జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా గుర్తింపు ఉన్న రాంరెడ్డికి ఇప్పటివరకు సరైన పదవి దక్కలేదని అతని అభిమానులు ఆవేదన చెందుతున్నారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న తనకు ఈసారి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని రాంరెడ్డి పార్టీ అధిష్టానానికి (పరిశీలకుడికి)మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఇప్పటివరకు ములుగు జిల్లాలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించగా, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్టీ మహిళకు ఇవ్వడం జరిగిందని,గతంలోనే పార్టీ తనకు జిల్లా అధ్యక్ష పదవి ఇస్తుందని చూశారు.పార్టీ తనకు జిల్లా అధ్యక్ష పదవి కేటాయించాలని మల్లాడి రాంరెడ్డి కోరుతున్నారు.1982 నుండి 1986 వరకు ఎన్ఎస్ యుఐ జిల్లా కమిటీలో పని చేశారు.1986 నుండి 1991 వరకు మండల కాంగ్రెస్ పార్టీలో పని చేశారు.1992 నుండి 1994 వరకు పాలంపేట పిఎసిఎస్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తించారు. 1995 నుండి 2003 వరకు పాలంపేట పిఎసిఎస్ చైర్మన్ గా పనిచేశారు.2003 నుండి 2010 వరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, 2010 నుండి 2014 వరకు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశారు.2015 నుండి భూపాలపల్లి లోక్ సభ ఎన్నికల కోఆర్డినేటర్ గా పార్టీకి సేవలు అందించారు. 2022 నుండి 2025 వరకు టీపీసీసీ సభ్యుడిగా,ప్రస్తుతం టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ,తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష పాత్రను పోషించాడు.ప్రజా చైతన్య యాత్రలో పాల్గొనడమే కాక ప్రతిపక్ష పార్టీ హోదాలో ధర్నాలు రాస్తారోకోలు నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

# ఆచార్య పేర్వారం జగన్నాథం స్మారక పురస్కార ప్రదానోత్సవ సభను విజయవంతం చేయండి

**హన్మకొండ 14 అక్టోబర్ ప్రజాజ్యోతి:** గురువారం 16 అక్టోబర్ 2025 సాయంత్రం 5: 30 నిమిషాలకు ఆచార్య పేర్వారం జగన్నాథం స్మారక పురస్కార ప్రదానోత్సవ సభ పి.ఆర్. భవన్, వడ్డేపల్లి రోడ్, హనుమకొండ లో జరగనున్నట్లు పేర్వారం జగన్నాథం ఫౌండేషన్ నిర్వాహకులు డా. పేర్వారం శంకర్రావు, డా. పేర్వారం శ్రీనాథ్ లు ఒక ప్రకటనలో తెలుపారు. కార్యక్రమంలో సభాధ్యక్షులుగా కాకతీయ విశ్వవిద్యాలయం, విశ్రాంత ఆచార్యులు డా. బన్న అయిలయ్య వ్యవహరిస్తారు.ముఖ్య అతిథి గా శ్రీ నాయిని రాజేందర్‌రెడ్డి శాసన సభ్యులు, హనుమకొండ, విశిష్ట అతిథి గా డా. అంపశయ్య నవీన్, కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార గ్రహీత, గౌరవ అతిథి గా శ్రీ ఇ.వి. శ్రీనివాసరావు జనరల్ సెక్రెటరీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి, ఆత్మీయ అతిథి గా శ్రీ వి.ఆర్. విద్యార్థి, ఖండాంతర కవి పాల్గొంటారు.2023 సంవత్సరానికి గాను డా. లింగంపల్లి రామచంద్ర, 2024 సంవత్సరానికి గానుడా. పెద్ది వెంకటయ్య, 2025 సంవత్సరానికి గాను ప్రముఖకవి శ్రీ పొట్లపల్లి శ్రీనివాసరావు కి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు అభిమానులు హాజరై సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.





## నరకాసుర వధ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్ సిటీ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):**
ఈ నెల 19న నగరంలోని ఉర్సు గుట్ట కుడా మైదానంలో జరగనున్న నరకాసుర వధ ఉత్సవాలను ప్రజలు అధిక సంఖ్యలో తిలకించాలని దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. మంగళవారం రాంనగర్ లో గల తన నివాసంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో ఉత్సవ పోస్టర్లను మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దీపాల పండుగ (దీపావళి) సందర్భంగా నరక చతుర్దశి రోజున నిర్వహించే ఈ నరకాసుర వధ ఉత్సవాలు పూర్వం జరిగిన సంఘటనలను నేటి తరానికి తెలియజేయడానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి వ్యక్తి దైవభక్తిని కలిగి ఉండాలని, అలాంటప్పుడే సమాజం ప్రశాంతంగా ఉంటుందని ఆమె సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరుపల్ల గౌతం, అవునూరి రామ్మూర్తి, దూడ బాల కొమురెల్లి, వనం మధు, శెట్టి మోహన్, టం టం నరసింహ, కుండె రాజు, ఆవునూరి అయిలేశం, మరుపల్ల శివ, కాటం సతీష్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్కతుర్తిలో పోషణ మాసం కార్యక్రమం



**ఎల్కతుర్తి అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో పోషణ మాసం ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, ఆరు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మాట్లాడిన టిడిపి ఓ మాట్లాడుతూ,,అందుబాటులో ఉన్న ఆకుకూరలు, పప్పులు, కూరగాయలను ప్రతిరోజు ఆహారంలో చేర్చుకోవాలి. పిడబ్ల్యూఓ, ఏడబ్ల్యూసీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ భోజనం చేయడం ద్వారా ఆరోగ్యలక్ష్మి కార్యక్రమం లక్ష్యాన్ని సాధించవచ్చు అని అన్నారు.
పిహెచ్సీ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ,,గర్భిణీ స్త్రీలు ప్రశాంతమైన వాతావరణంలో గడపడం ఎంతో ముఖ్యం. ఉమ్మడి కుటుంబాల మద్దతు లభిస్తే, ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనిస్తుంది అని చెప్పారు.ఏబీఎన్ ప్రతినిధి మాట్లాడుతూ.మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం సుఖశాంతులతోఉంటుంది.అందుకే ప్రతి తల్లి ఆరోగ్యం ప్రాధాన్యమివ్వాలి అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వి.డబ్ల్యూ. జయంతి విచ్చేయగా, సిడిపిఓ స్వరూప, ఏటీఎం కవిత, పిహెచ్సీ డాక్టర్ రాజశేఖర్, సూపర్వైజర్లు ప్రసూన, సుజాత తదితరులు పాల్గొన్నారు. తల్లులు, గ్రామస్థులు కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

## గొల్లపల్లిపాన్ షాప్ లో దొంగతనం

**కేసు నమోదు ఎస్ఐ రాహుల్ రెడ్డి**

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ):**



ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ గాంధీ విగ్రహం దగ్గర గల పాన్ షాప్ లో మహ్మద్ ఖరీఫ్ ,సోమవారం రాత్రి వరకు 10 గంటల వరకు పాన్ షాప్ నడిపి తాళం వేసిన తర్వాత దొంగతనం జరిగినదని అందులో విలువగల సిగరెట్ డబ్బాలు ,పాన్ మసాలాలు దొంగలించబడ్డాయని ఫిర్యాదులు చేశారు. పోలీసులు దర్యాప్తు జరిపి కేసు నమోదు చేసినట్టు ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# వేయి స్తంభాల దేవాలయ హుండీ లెక్కింపు ı రూ.11.86 లక్షల ఆదాయం

**హనుమకొండ, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):**
చారిత్రాత్మక వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు ప్రసాద్ పర్యవేక్షణలో నాట్యమండపంలో హుండీ లెక్కింపు చేపట్టారు.గత నెల రోజులుగా పండుగల నేపథ్యంలో భక్తుల ద్వారా సమర్పించిన హుండీలు, టికెట్లు, రుసుములు కలిపి మొత్తం ?11,86,967 రూపాయలు ఆదాయంగా లభించాయని ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ తెలిపారు. ఇందులో హుండీ ద్వారా ?5,56,967, టికెట్లు మరియు రుసుముల ద్వారా ?6,30,000 రూపాయలు వచ్చినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, సిబ్బంది అండ్ మధుకర్, ఎల్. రామకృష్ణ, మీ. రజిత రాజు, రాజేశ్వర సేవా సమితి మహిళా సభ్యులు పాల్గొన్నారు. భక్తులు ఆధ్యాత్మిక భావంతో ఆలయాన్ని సందర్శించి పూజలు, అభిషేకాలు,



అర్చనలునిర్వహించుకోవడం వల్ల ఈ ఆదాయం సమకూరిందని ఈవో అనిల్ కుమార్ తెలిపారు.

# కోర్టు కేసులో ఉన్న భూమిలో శుభ్రం చేయడానికి యత్నం

**-పోలీసులకు పిర్యాదు -స్థానిక ఎమ్మెల్యే అండతో దురాక్రమణకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణ**

**ధర్మసాగర్, అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి):**
కోర్టు వివాదంలో ఉన్న భూమిలో జెసిబితో దౌర్జన్యంగా శుభ్రం చేయడానికి ప్రయత్నించి అడ్డున్నందుకు చంపుతానని బెదిరిస్తున్నట్లు బాధితుడు రావుల నీరజ్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాధితుడు నీరజ్ రెడ్డి మాట్లాడుతూ... గత కొద్ది సంవత్సరాలుగా రావుల వెంకట్రెడ్డికి తమకు మధ్య 6గుంటల ఇంటి స్థలంలో వివాదం కొనసాగుతుందని ఇట్టి వివాదం కోర్టులో ఉన్నట్లు తెలిపారు. ఇట్టి ఇంటి స్థలంపై తప్పుడు దస్తావేజులు సృష్టించి అక్రమించుటకు ప్రయత్నిస్తుండగా వారు సింపుల్ సేల్ డీడ్ దాక్యుమెంట్తో ఇంటి స్థలమును తన అమ్మ పేరు నుండి రావుల వెంకట రెడ్డి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇట్టి విషయమై స్థానిక పోలీస్ స్టేషన్ ధర్మసాగర్లో ఫిర్యాదు చేయగా వారు సృష్టించిన డాక్యుమెంట్ తప్పు అని ఫోర్నెసిక్ ట్రూత్ ల్యాబ్లో ఇది ఫేక్ (తప్పుడు) డాక్యుమెంట్ అని ధృవపరిచారు. దీంతో మేము ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు హనుమకొండలో ఆశ్రయించి కోర్టులో దావా వేయగా మాకు ఇంకేంక్షన్ ఆర్డర్ ఇచ్చినారు.



కాగా ఈనెల 12న వివాద స్థలంలో రావుల వెంకట్రెడ్డి అనే వ్యక్తి జేసీబీతో భూమి చదును చేస్తుండగా వెళ్లి డయల్ 100కు ఫోన్ చేసినట్లు చెప్పారు. కాగా వెంకట్ రెడ్డి అనే వ్యక్తి తనపై దుర్భాషలాడుతూ నువ్వు ఎవ్వరికైన చెప్పుకో నా వెనుక కడియం శ్రీహరి ఉన్నాడు. నువ్వు డీజీపీకా చెప్పుకున్న నన్ను ఎం చేయలేరు అని అన్నట్లు బాధితులు పేర్కొన్నారు.. కాగా ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. రావుల వెంకట్రెడ్డి, అతని అనుచరుడు విష్ణులతో తనకు ప్రానమని ఉందని బాధితుడు నీరజ్ రెడ్డి ఆరోపించారు.

# బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ : కలెక్టర్



**నర్సంపేట/ప్రజాజ్యోతి**
నర్సంపేట పట్టణంలోని బీసీ హాస్టల్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల వసతి సదుపాయాలు, విద్యార్థులకు అందుతున్న భోజనం, తరగతుల నిర్వహణ, హాజరు పట్టికలు, విద్యా ప్రమాణాలు, శుభ్రత వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకున్నారు.వసతి గదులు,తరగతి గదులు, మరుగుదొడ్ల పరిస్థితులు గురించి అడిగి వివరాలు తీసుకున్నారు. విద్యార్థులకు మంచి భోజనాన్ని వంట సరుకులను ఎప్పటికప్పుడు పండ్లు కూరగాయలు తాజాగా ఉండాలి వంటగది ఆయిల్ పప్పు వంటకు సంబంధించినవి నాణ్యతను ఉండేలా చూడాలని అన్నారు.భోజన నాణ్యతను పరిశీలించి ప్రతిరోజు మెనూ కచ్చితంగా పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ అధికారి, తాహసిల్దార్,మున్సిపల్ కమిషనర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

